జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ | ఆదివారం 21 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 138 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, ప్రత్యేక దినాలు : పితృ దినోత్సవం, ప్రపంచ సంగీత దినోత్సవం, ప్రపంచ హైడ్రోగ్రఫీ దినోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవం, సూర్యోదయం : 5:27 సూర్యాస్తమయం : 6:31, చంద్రోదయం : 11:26 । చంద్రాస్తమయం : 11:54 పంచాంగం : తిథి : శుద్ధ సప్తమి రా. 7:59 వరకు, తర్వాత అష్టమి, నక్షత్రంలి: పుబ్బ మ. 2:34 వరకు, తర్వాత ఉత్తర, యోగం : సిద్ధి సా. 4:35 వరకు, తర్వాత వ్యతీపాత, కరణం : గరజి ఉ. 8:28 వరకు, తర్వాత వణిజ రా. 7:59 వరకు, తర్వాత భద్ర

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# పుస్తకాల భారం



## ఎల్‌కేజీ నుంచే బండెడు పుస్తకాలు
## మోయలేక బాల కూలీలుగా మారుతున్న విద్యార్థులు
## పిన్న వయస్సులోనే అనారోగ్యం పాలవుతున్న చిన్నారులు
## ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లు
## పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



**కామారెడ్డి**

ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎన్ని విద్యా కమిషన్లు వేసి నివేదికలు సమర్పించినా పాఠశాల విద్యార్థులకు బ్యాగుల భారం తగ్గడంలేదు. గతంలో విద్యాశాఖ జీవో జారీ చేసినప్పటికీ ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రం ఎలాంటి నిబంధనలు పాటించడం లేదు. అన్ని నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయి. విద్యార్థుల వయస్సు, తరగతికి మించి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పుస్తకాల భారం మోపుతున్నాయి. దీంతో పిల్లలపై మానసికంగా, శారీరకంగా తీవ్ర ప్రభావం పడుతున్నది. ఈ భారం తగ్గించేందుకు గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు విద్యా శాఖ 2017 జూలై 19న జీవో జారీచేసింది. ఈ జీవోను పకడ్బందీగా అమలు చేయాలని విధి విధానాలనూ కూడా విడుదల చేసింది. జిల్లా విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు సైతం జారీ చేసింది. కానీ ప్రైవేట్ పాఠశాలలు మాత్రం జీవోను అమలు చే యడం లేదు. విద్యను వ్యాపారం చేసి, విద్యార్థులపై బ్యాగుల భారం మోపుతున్నాయి. పాఠశాలల్లోనే పుస్తకాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాయి. ఏ తరగతికి స్కూల్ బ్యాగు ఎన్ని కేజీల బరువు ఉండాలని ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ ఆదేశాలను ప్రైవేట్ పాఠశాలలు బేఖాతరు చేస్తూ వివిధ రకాల మెటీరియల్, సిలబస్‌ల పేరుతో విద్యార్థుల భుజాన మోయలేని భారం మోపుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో అపార్ట్‌మెంట్లలో విద్యాభ్యాసం కొనసాగడం గమనార్హం. పైకి వెళ్లడానికి విద్యార్థులు పుస్తకాలను మోసుకెళ్లడంతో వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నది. బాల్యంలోనే అనారోగ్యానికి గురికావాల్సి వస్తున్నది. పిల్లలపై బ్యాగులభారం మోపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖాధికారులు మౌనంగా ఉంటున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలు పుస్తకాల బరువుతో అలసిపోయి అనారోగ్యం పాలవుతున్నారని, భారం తగ్గించాలని కోరుతున్నారు.

# యూరియా పై కర్షకుల కడుపు మంట




- ఖరీఫ్ సీజన్ అందని యూరియా
- అప(హ)సోపాల యాప్..!
- ఒక నిమిషంలో స్టాక్ నిల్..!
- మండిపడ్డ రైతులు రైతు వేదికలో ఉద్రిక్తత
- తక్షణమే చేరుకున్న అధికార యంత్రాంగం

# ఇందిరమ్మ ఇళ్ల అమలులో కామారెడ్డి జిల్లా విశిష్ట ప్రగతి



# తెలంగాణాలో రాబోయేది బీజేపీ సర్కారే



రాబోయే కాలంలో తెలంగాణలో వచ్చేది బీజేపీ సర్కారేనని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో నిర్వహించిన నాగిరెడ్డిపేట్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి అసలైన బలం నిబద్ధత కలిగిన కార్యకర్తలేనని, పార్టీ సిద్ధాంతకర్త దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయాలని సూచించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మోదీ 12ఏళ్ల పాలన దేశంలో సుభిక్ష పాలనా కొనసాగుతుందని, ఇప్పటికే 24 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో సర్కార్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రమోషన్‌తో నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో హెప్సీబా రాణి, ఎంపీఓ త్రివేద్‌కు సన్మానం

## ప్రజా సేవలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేష్ అభినందనలు





**కామారెడ్డి, రూరల్ జూన్ 20 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలో గత కొంతకాలంగా ఇన్‌చార్జి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో విశేష సేవలు అందించిన హెప్సీబా రాణి ప్రమోషన్ పొంది నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆమెకు ఘనంగా సన్మానం నిర్వహించారు. అదే విధంగా మండల అభివృద్ధి కార్యక్రమాల్లో విశేష సేవలు అందించిన ఎంపీఓ త్రివేద్ను కూడా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి దినపత్రిక కామారెడ్డి మండల రిపోర్టర్ సురేష్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో జరిగింది. ఇద్దరు అధికారులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి వారి సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన వారు, హెప్సీబా రాణి ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేసిన కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, గ్రామపంచాయతీల అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో విశేష కృషి చేశారని తెలిపారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు గ్రామీణాభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఆమెకు లభించిన పదోన్నతి ఆమె కృషికి ప్రభుత్వం ఇచ్చిన తగిన గుర్తింపేనని పేర్కొంటూ, కొత్త బాధ్యతల్లోనూ అదే నిబద్ధతతో ప్రజలకు సేవలందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఎంపీఓ త్రివేద్ మండల పరిధిలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు, ఉపాధి హామీ పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి విశేషంగా కృషి చేసి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. ఆయన సేవలను గుర్తిస్తూ సన్మానించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేష్ మాట్లాడుతూ, ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే అధికారులను అభినందించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసే అధికారులకు ఇలాంటి సన్మానాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొని హెప్సీబా రాణి, త్రివేద్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి భవిష్యత్ సేవలు మరింత ఉన్నత స్థాయిలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఘనంగా అభినందించారు.

# తెలంగాణాలో రాబోయేది బీజేపీ సర్కారే.

## బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు..



**నాగిరెడ్డిపేట్,జూన్20(ప్రజాజ్యోతి);** రాబోయే కాలంలో తెలంగాణలో వచ్చేది బీజేపీ సర్కారేనని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో నిర్వహించిన నాగిరెడ్డిపేట్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి అసలైన బలం నిబద్ధత కలిగిన కార్యకర్తలేనని,పార్టీ సిద్ధాంతకర్త దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయాలని సూచించారు.ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మోదీ 12ఏళ్ల పాలన దేశంలో సుభిక్ష పాలనా కొనసాగుతుందని,ఇప్పటికే 24 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో సర్కార్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నిధులు మంజూరు చేస్తున్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లు కేంద్రంపై విమర్శలు చేయడం సరికాదన్నారు.తెలంగాణాలో అధికారం చేపట్టిన బీఆర్ఎస్,కాంగ్రెస్ లు అప్పుల పాలు చేశాయని, తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బీజేపీయే ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి నేడు హామీలను మర్చిపోయిందని,కనీస రాష్ట్ర ప్రజల సమస్యలను కూడా తీర్చడం లేదని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు రైతులకు ఉపయోగపడేటువంటి ఎలాంటి ప్రాజెక్టును ప్రారంభించలేదని రైతులు ఈ విషయాన్ని గమనించి రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు.హైదరాబాదులో హైడ్రా పేరుతో పేదోళ్ల ఇండ్లను కులుస్తూ రేవంత్ రెడ్డి మాత్రం ప్రభుత్వ భూములను అమ్మేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని విమర్శించారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను గ్రహించి రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని సూచించారు.ఎల్లారెడ్డిలో సర్వే బీజేపీకి అనుకూలంగా ఉందని,ఎల్లారెడ్డిలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని దీనికోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 200 మంది కార్యకర్తలు బీజేపీలో చేరడంతో వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పైడి ఎల్లారెడ్డి,కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్న రాజులు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజమోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,అసెంబ్లీ కన్వీనర్ లింగారావు,జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు,నాగిరెడ్డిపేట బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్,బేజ్జం చెరువు తండా సర్పంచ్ భాస్కర్,మాజీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి,శ్రీకాంత్ నాయకులు గోపాల్ గౌడ్,రాజిరెడ్డి,కిషన్,ఈశ్వర్ గౌడ్,గోపాల్,గణేష్,మల్లేష్,రామానుజన్,శేఖర్,రాజు,వెంకట్ రెడ్డి,విష్ణువర్ధన్,కొండా మీరతాయి,సాయిలు,రాములు,అంజయ్య,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయంలో వరి సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానం

రైతుల పట్ల తీసుకున్న నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వ సిగ్గులేని తనానికి నిదర్శనం.

రైతులు ఎక్కడికక్కడ ధర్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంకు చలనం లేదు.

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేస్తుంది.

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 20. (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గాలికి వదిలేసి రైతులకు ఇచ్చిన హామీలను మరిచి కేంద్రం ఇచ్చిన కోట మాత్రమే కొనుగోలు చేస్తానని చెప్పడం ప్రభుత్వానికి సిగ్గుచేటని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆరోపించారు.శనివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తక్కువ దిగుబడి నిచ్చే వంగడాలను పండిస్తేనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పి, రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో వ్యవసాయాన్ని కుంటు పడేసి, రైతులను మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.గత కేసీఆర్ పాలనలో రైతులు రాజుగా జీవించారని గుర్తు చేసారు. రైతాంగానికి 24 గంటల కరెంట్ ఇచ్చి వరి ధాన్యం సాగులో తెలంగాణా రాష్ట్రానికి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్ ధీ అని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి రాగానే రైతులు మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడవద్దని రైతు బీమా ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు బీమా ప్రీమియం కట్టడానికి డబ్బులు లేవు.రాష్ట్రంలో రైతు భరోసా మూడు విడతలు ఎగ్గొట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.రైతాంగాన్ని నీచంగా, దుర్మార్గంగా మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.ఎరువుల కోసం అప్ విధానం తొలగించి రైతులకు నేరుగా ఎరువులను పంపిణీ చేయాలని లేని పక్షంలో రైతులు తగిన బుఫ్ఫిచెప్తారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 71 సార్లు డిల్లీ వెళ్లి ముఖ్యమంత్రి రాష్ట్రం కోసం చేసిందేమీ లేదు.రైతు డిస్కంల పేరుతో రైతులను మోసం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది.బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన అండగా ఉంటుంది.ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది.రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను నాశనం చేయడమే మోడీ, బీజేపీ పార్టీ ఉద్దేశ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2026 ఓటరు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 20. (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (స్పెషల్ ఇంటర్వ్యూ రివిజన్ – సార్) 2026 కార్యక్రమంపై ఓటర్లలో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించి, ఎన్నికల ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రత్యేక విస్తృత పునర్విమర్శ కార్యక్రమంలో భాగంగా జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అభ్యంతరాలు దరఖాస్తుల పరిశీలన అనంతరం అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించబడుతుందని తెలిపారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించనున్నట్లు పేర్కొంటూ, ప్రజలు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, ఎన్వి గిరి, జైపాల్ రెడ్డి ఎమ్మార్వో హిమబిందు, మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ,ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీఎంను సన్మానించిన గ్రామ సర్పంచ్



**నాగిరెడ్డిపేట్,జూన్20(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండలానికి నూతన ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన దత్తును ధర్మారెడ్డి గ్రామా సర్పంచ్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామా సర్పంచ్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో సీజన్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం సేకరించి ధాన్యం డబ్బులు సకాలంలో రైతు ఖాతాలో జమ చేయడం జిల్లా స్థాయి కాకుండా రాష్ట్రస్థాయిలో రికార్డు సృష్టించారని,ధర్మారెడ్డి సీసీగా విధులు నిర్వహిస్తూ ఏపీఎంగా బాధ్యతలు తీసుకోవడం శుభపరిణామంఅని,భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయరాజు,పంచాయతీ కార్యదర్శ రమేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కార్యదర్శిగా బాశెట్టి నాగేశ్వర్



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 20** కామారెడ్డిలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కైలాస శ్రీనివాస రావు మరియు ఉత్తర తెలంగాణ రీజియన్ చైర్మన్ శని శెట్టి గౌరీ శంకర్ చేతుల మీదుగా బీబీపేట గ్రామానికి చెందిన భాశెట్టి నాగేశ్వర్ కు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందచేయడం జరిగింది, ఇట్టి సమావేశంలో కైలాస శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి మరియు వారికి వారి పిల్లలకు చదువులో గాని వ్యాపారంలో గాని ఆర్థిక స్తోమత కల్పించాలని సమావేశం ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం పేద ఆర్యవైశ్యులకు విద్యలో మరియు ఉపాధిలో ప్రభుత్వపరంగా కోట కేటాయించాలి అని శని శెట్టి గౌరీ శంకర్ కోరారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బ యాదగిరి, ఇల్లేందుల ఆంజనేయులు, బీబీపేట మండల ఆర్యవైశ్య కార్యదర్శి దుద్దెల విశ్వప్రసాద్, బీబీపేట మాజీ ఉప సర్పంచ్ ఉప్పల సాయినాథ్, వాసవి క్లబ్ అధ్యక్షులు మురికి శ్రీనివాస్ ,రెడ్డి శ్రీనివాస్, జోర్రిగల శ్రీనివాస్, తాటిపల్లి రమేష్, అర్వపల్లి రమేష్, రామచంద్రం, నీల బైరయ్య, భాషెట్టి వెంకటేశం, నాఘవేందర్, ఉప్పల మనోజ్, తొడుకునూరి నాగభూషణం, ఆర్వపల్లి రాజేందర్, మొగిలిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి బడి వైపు తిరిగి చూడని సమాజం...!

## సుధాకర్ రెడ్డి గడీల

**రామారెడ్డి జూన్ 20 (ప్రజా జ్యోతి)** గుడి గోపురానికి గంగాజలం చల్లే చేతులు గురుకుల ద్వారానికి మాత్రం దుమ్మే చల్లుతున్నాయి. దేవుని ప్రతిమకు పూలదండలు అర్పించే మనసులు దేశ భవిష్యత్తు నిలిచిన బడికి ఒక చూపు ప్రేమను అర్పించలేక పోతున్నాయి.ప్రభుత్వ బడిని చులకన చేస్తున్న సమాజమా! నీ చరిత్రకు నీడనిచ్చిన అక్షర వృక్షాన్ని
నీవే గొడ్డలితో నరుకుతున్నావని
ఎప్పుడైనా ఆత్మపరిశీలన చేసుకున్నావా? నీ తాత చదివిన బడి,నీ తండ్రి నిలదొక్కుకున్న బడి,
నీ ఊరి అధికారిని, వైద్యుడిని, గురువును, సైనికుడిని సృష్టించిన అదే పాఠశాలను ఈనాడు "పేదల బడి" అని ముద్ర వేస్తూ నీ స్వీయ చరిత్రను నీవే అవమానిస్తున్నావు.
విద్యను వ్యాపార వస్తువుగా చూసే దృష్టి
వివేకాన్ని కబళించినప్పుడు
పాఠశాలలు జ్ఞాన మందిరాలు కాక,
లాభాలై దుకాణాలైపోయాయి.
రంగురంగుల భవనాలను చూసి విద్య రంగును కొలుస్తున్నావు.మెరిసే యూనిఫారాలను చూసి
మేధస్సు విలువను నిర్ణయిస్తున్నావు.
వచ్చీరాని ఆంగ్లభాషను
విద్యకు పరమ ప్రమాణంగా భావించి,
మాతృభాషలో వికసించే మేధస్సును
నీవే అవహేళన చేస్తున్నావు.
అప్పులు చేసి, ఆస్తులు అమ్మి,ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ప్రైవేటు విద్యాలయాల ద్వారాల ముందు క్యూలో నిలబడుతున్నావు.
కానీ నీ ఊరి ప్రభుత్వ బడిలో నీ చెమట చుక్క పడిందా? ఒక మొక్క నాటావా? ఒక పుస్తకం ఇచ్చావా? ఒక పిల్లవాడిని చేర్పించావా,విమర్శించడానికి వంద నోళ్లు ఉన్నా,
విమోచనకు ఒక చేయి కూడా ముందుకు రాని
విచిత్ర సమాజంగా మారిపోయావు.విద్య అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని,అది సామాజిక ధర్మమని,
అది నాగరికతకు నాభి అని,అది భవిష్యత్తుకు భరోసా అని,
మరిచిపోయిన మానసిక దారిద్ర్యం నిన్ను ఆక్రమించింది.గురువును జీతభత్యాల కొలమానం లో చూసి
అతని తపస్సును మరచిపోయావు.
తరగతి గదిలో వెలిగే దీపాన్ని చూడకుండా,
పేపర్లో వచ్చే అపవాదులను మాత్రమే చదివావు.కొన్ని లోపాలను చూసి
మొత్తం వ్యవస్థను శవపేటికలో పెట్టావు.
కొన్ని ముళ్ళున్నాయని
మొత్తం తోటనే నరికివేయాలనుకున్నావు.
ఓ సమాజమా!
నీకు వచ్చిన రోగం పేదరికం కాదు,
ప్రదర్శనలపై మోహం.
అది వినియోగవాద జ్వరం.అది ఆత్మవిస్మృతి వ్యాధి.నీ ఇంటి ముందు చెత్త కనిపిస్తే చీపురుతో శుభ్రం చేస్తావు.కానీ నీ ఊరి బడి బలహీనంగా కనిపిస్తే దానిని బలపరచకుండా
పారిపోయే మార్గాన్ని వెతుకుతున్నావు.
ఇది పరిష్కారం కాదు,
ఇది పరారీతత్వం.
ప్రభుత్వ బడి నీది కాదు అని అనుకుంటున్నావు.
అందుకే దాని గోడలపై నీ ప్రేమ రాయబడలేదు.
అది నీ ఆస్తి కాదు అనుకున్నావు,
అందుకే దాని భవిష్యత్తు నీ ఆలోచన కాలేదు.
నీ పిల్లల్ని కాపాడుకోవాలనే ఆరాటంలో నీ ఊరి పిల్లల భవిష్యత్తును మరచిపోయావు.
ఇది విద్యా అసమానతకు విత్తనం.ఇది సామాజిక విభేదానికి మూలం.
గ్రామ యువకులారా!
మీ క్రీడా సంఘాల శక్తి,
మీ ఉత్సవాల ఉత్సాహం,
మీ రాజకీయ చర్చల వేడి
ఒక్కసారి బడి వైపు తిరిగితే,ప్రతి ప్రభుత్వ పాఠశాల నందనవనమవుతుంది.
ప్రతి తరగతి గది
స్వప్నాలనిలయమవుతుంది.ప్రతి బాలుడు
భారత భవిష్యత్తుకు ప్రతిరూపమవుతాడు.
ఒక గోడకు రంగు వేయడం కంటే
ఒక విద్యార్థి మనసుకు వెలుగు నింపడం గొప్పది.
ఒక వేడుకకు ఖర్చు పెట్టడం కంటే
ఒక గ్రంథాలయానికి పుస్తకం కొనివ్వడం శ్రేష్ఠం.
కానీ,తప్పును సరిదిద్దే శక్తిని కోల్పోయిన సమాజం విమర్శను మాత్రమే వృత్తిగా చేసుకుంది.అపోహలను మాత్రమే ఆయుధంగా మార్చుకుంది.గురుకులాన్ని కాపాడలేని జాతి
గోపురాలను కాపాడినా ప్రయోజనం ఏమిటి?
అక్షరాన్ని నిర్లక్ష్యం చేసిన నాగరికత అభివృద్ధి అనే పదాన్ని పలికినా
అది శూన్యమే.బడిని చులకన చేయకు సమాజమా!అది కేవలం భవనం కాదు,భవిష్యత్తు.
అది కేవలం తరగతి గది కాదు,తరాలను తీర్చిదిద్దే యజ్ఞవేదిక.అది కేవలం గురువు ఉద్యోగం కాదు
జాతి ఆత్మను వెలిగించే తపస్సు.బడిని బాగు చేయాల్సిన బాధ్యత
ప్రభుత్వానిదే కాదు,
ప్రతి పౌరుడిదీ.
ఎందుకంటే "పాఠశాల కూలిపోతే గోడలే కూలవు,ఒక జాతి ఆలోచన కూలిపోతుంది.
గురువు అవమానితుడైతే వ్యక్తి కాదు,విలువలే అవమానితమవుతాయి.
అక్షరాన్ని నిర్లక్ష్యం చేసిన సమాజం చివరకు తన భవిష్యత్తునే అనాథగా విడిచిపెడుతుంది. గ్రామంలో ఉన్న సామాజిక బాధ్యులకు ,యువకులకు
విద్యా సామాజిక బాధ్యత.

# ప్రభుత్వ పాఠశాలపై అపార విశ్వాసం చాటిన మర్కల్ సర్పంచ్ దంపతులు

**తమ ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచిన**

**కుంట ప్రియాంక -- సుభాష్ రెడ్డి**



**సదాశివనగర్, జూన్ 20 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందనే విశ్వాసాన్ని మాటల్లో కాకుండా చేతల్లో నిరూపిస్తూ మర్కల్ గ్రామ సర్పంచ్ కుంట ప్రియాంక, ఆమె భర్త కుంట సుభాష్ రెడ్డి తమ ఇద్దరు పిల్లలు కుంట రితన్యా రెడ్డి, కుంట రియాన్ష్ రెడ్డిలను తమ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి గ్రామానికి ఆదర్శంగా నిలిచారు. ప్రజాప్రతినిధులు తమ సొంత పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన బోధన, డిజిటల్ తరగతి గదులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, క్రీడా సామగ్రి, పరిశుభ్రమైన తాగునీరు, బాలబాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు, సురక్షితమైన విద్యా వాతావరణం వంటి అనేక సౌకర్యాలను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సర్పంచ్ కుంట ప్రియాంక--సుభాష్ రెడ్డి దంపతులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ విద్యపై తమకున్న నమ్మకాన్ని చాటిచెప్పారు. విద్య అనేది కేవలం ఖరీదైన పాఠశాలల్లోనే లభించదని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, మెరుగైన బోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత. మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను నమ్మి అందరూ తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలి. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. సర్పంచ్ దంపతుల నిర్ణయాన్ని గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, యువత హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ప్రజాప్రతినిధులు స్వయంగా ప్రభుత్వ పాఠశాలలను విశ్వసించి తమ పిల్లలను అక్కడే చేర్పించడం వల్ల ఇతర తల్లిదండ్రులకు కూడా మంచి సందేశం వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మరింత పెరిగే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

విద్యావేత్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రభుత్వం, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.

మర్కల్ గ్రామ సర్పంచ్ కుంట ప్రియాంక--సుభాష్ రెడ్డి దంపతులు తమ ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ విద్యపై సమాజంలో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా, "ప్రభుత్వ పాఠశాలలే మన పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది" అనే సందేశాన్ని ఆచరణలో చాటిచెప్పి గ్రామానికి ఆదర్శంగా నిలిచారని పలువురు ప్రశంసించారు.

# పీఎం కిసాన్ 23వ విడత నిధుల విడుదల కార్యక్రమం

**రైతుల ఖాతాల్లో రూ.2,000 చొప్పున జమ**

**ఇస్రోజీవాడి రైతు వేదికలో కార్యక్రమం**





**కామారెడ్డి, రూరల్ జూన్ 20 (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి () పథకం కింద 23వ విడత ఆర్థిక సాయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు. ఈ విడతలో అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున నేరుగా జమ చేయబడింది.ఈ సందర్భంగా కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి రైతు వేదికలో పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం అర్హులైన రైతులకు మూడు విడతలుగా మొత్తం రూ.6,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులు రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయడానికి, ఇతర వ్యవసాయ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన రైతులు తమ ఈ-కేవైసీ (), ఆధార్, బ్యాంకు వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇస్రోజీవాడి వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) దేవేంద్ర, శబ్దిపూర్ ఏఈఓ, రైతులు, గ్రామ పెద్దలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. రైతులు మాట్లాడుతూ, పీఎం కిసాన్ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం సాగు ఖర్చులను తగ్గించడంలో ఎంతో ఉపయోగపడుతోందని, ఈ పథకాన్ని మరింత మంది అర్హులైన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమం రైతులకు పథకం వివరాలు, ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ విజయవంతంగా ముగిసింది.

# పిట్లం చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**పిట్లం జూన్20 (ప్రజా జ్యోతి)** పిట్లం చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా మర్గల వేణు, ఉపాధ్యక్షుడిగా లోక సంతోష్, ప్రధాన కార్యదర్శిగా సన్నపుల్ల దత్తాత్రి, కోశాధికారిగా కర్రే సుజాతలను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గానికి ఎన్నికల అధికారి టి. మురళీధర్ గౌడ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మర్గల వేణు మాట్లాడుతూ త్వరలో సభ్యత్వ నమోదు చేపట్టి అర్హులైన వారికి పెన్షన్లు అందేలా కృషి చేస్తానన్నారు. అలాగే సంఘం భవనం మరమ్మతులకు తాను రూ.50 వేలు, ఉపాధ్యక్షుడు లోక సంతోష్ రూ.20 వేలు విరాళంగా అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సన్నపుల్ల మధు, నీలకంఠ సంఘం అధ్యక్షుడు మర్గల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశం

--కొనుగోలుదారులకు బిల్లులు తప్పనిసరి

--నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

--ఏవో ప్రజాపతి



**సదాశినగర్, జూన్ 20 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ గ్రామ రైతు వేదిక లో సదాశివనగర్ మండలం లో గల విత్తనా డీలర్స్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ప్రజాపతి శనివారం స్థానిక ఫర్టిలైజర్ షాప్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డీలరు ప్రభుత్వ సూచనల ప్రకారం ఎరువుల విక్రయించాలని ప్రభుత్వం సూచించిన వరి సన్న రకాలు మాత్రమే అమ్మాలని, అదేవిధంగా రైతులను సన్నారకాల వైపు మళ్ళించే విధంగా చెప్పాలని వివరించడం జరిగింది.రైతులకి నాణ్యమైన విత్తనాలు అందించాలని, కొనుగోలు చేసిన ఎరువులకు గాని మందులకు గాని సరైన బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించడం జరిగింది. రోజువారీగా స్టాక్ బోర్డ్స్, స్టాక్ రిజిస్టర్లు తప్పనిసరిగా మైంటైన్ చేయాలని సూచించడం జరిగింది.నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వాన్నిబంధనలు విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో తెలపడం జరిగింది.

# మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి ఎన్నిక

-- అధ్యక్షుడు హన్మయొల్ల నవీన్



**రామారెడ్డి జూన్ 20 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా హన్మయొల్ల నవీన్ పటేల్ రామారెడ్డి, ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఉపసర్పంచులు శనివారం సమావేశమై ఉపసర్పంచ్ ల ఫోరం బలోపేతం కోసం ప్రత్యేక చొరవతో తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు గాను ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ యొక్క బాధ్యతను న్యాయబద్ధంగా ఫోరం కోసం అహర్నిశలు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి మోషన్ పూర్, జనరల్ సెక్రెటరీ గంగావతి రమేష్ స్కూల్ తండా, కోశాధికారి కైరా శ్రావణ్ గౌడ్ రంగంపేట్, ఆయా గ్రామాల ఉపసర్పంచ్ లు పర్వారెడ్డి, గాంద్ర అంజయ్య, దయానంద్, ప్రవీణ్ గౌడ్, శంకర్, రాజు అరికుప్ప, కిషోర్ లు పాల్గొనడం జరిగింది.

# రాంపూర్ గడ్డ అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**గాంధారి, జూన్ 20 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని రాంపూర్ గడ్డ అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై గాంధారి పోలీసులు శనివారం ఆకస్మిక దాడి నిర్వహించారు. గాంధారి పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేందర్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా డబ్బులు పెట్టి ముడుముక్కల పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.21,610 నగదు, నాలుగు వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# జేసీ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల రిజిస్టర్ మాయమైంది...

**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 20.**.నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న జేసీ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు రిజిస్టర్ మాయమైంది గత కొన్ని రోజులు అడ్మిషన్ ల రిజిస్టర్ కనిపించడం లేదు. సర్వత్ర విమర్శలు వస్తున్నాయి విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో అడ్మిషన్ల కోసం వచ్చే తల్లిదండ్రులకు వేరే రిజిస్టర్ పెట్టి అడ్మిషన్లు చేసుకుంటున్నాట్లు తెలుస్తోంది. 2019 నుంచి విద్యార్థుల పేర్లు, వివరాలను నమోదై ఉన్న రిజిస్టర్ సుమారు 40 రోజులుగా కనిపించకపోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత హెచ్ఎంను వివరణ కోరగా పాఠశాలలోని సిబ్బంది కరణశీగా రిజిస్టర్ మాయమైందని పోలీసులకు (దీశీసఖ్లుఅ జూశీశ్రీఅఎవ ) సైతం ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్

**జూన్ 21 ప్రొఫెసర్ జయశంకర్ 15 వ వర్ధంతి**

**జె.జె.సి.పి. బాబూరావు**
**రీసెర్చ్ స్కాలర్**





రామారెడ్డి జూన్ 20 (ప్రజా జ్యోతి) నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్లో 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష'ను రగిలించిన చైతన్యస్ఫూర్తి ప్రొఫెసర్ జయశంకర్. 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే ఈ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి తెలంగాణ స్వరాష్ట్ర చైతన్యజ్వాలలను రగిలించిన ధిక్కారస్వరం ఆయన. 'తెలంగాణ కేవలం రాజకీయ సమస్య కాదు. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక సమస్య. అన్నింటికి మించి ఆత్మగౌరవ సమస్య' అని ఎలుగెత్తి నినదించిన పోరాటయోధుడు ఆయన. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట క్రమంలో అడుగడుగునా ఎన్నో అడ్డంకులు ఎదురైననూ ఆయన వాటన్నింటిని ప్రతిఘటించి ముందుకు సాగిపోయారు తప్ప ఆయన ఏనాడు వెనకడుగు వేయలేదు. 'మా వనరులపై మాకు అధికారం కావాలి. మా తెలంగాణ మాగ్గావాలి' అని ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితమంతా అవిశ్రాంతంగా ఉద్యమించారు.

**తెలంగాణ సిద్ధాంతకర్త'గా..!**

ప్రాచుర్యం పొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 1934 ఆగష్టు 6 నాడు మహాలక్ష్మి, లక్ష్మీకాంత్‌రావు అనే దంపతులకు రెండవ సంతానంగా జన్మించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం లోని అక్కంపేట ఆయన స్వగ్రామం. ప్రొఫెసర్ జయశంకర్ బెనారస్ యూనివర్శిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొంది తదనాంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పూర్తి చేశారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుండే తీవ్రంగా నినదించారు. ఆయన విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఇడ్లీ - సాంబర్ గో బ్యాక్' అంటూ ఆయన నినదించారు. నాన్ ముల్కీ ఉద్యమంలోనూ ఆయన ప్రముఖపాత్ర పోషించారు. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకించి మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం' ఆకాంక్షను ఆయన ఆనాడే నొక్కి చెప్పారు.

**విప్లవ విద్యార్థి ఉద్యమానికి...!**

వరంగల్‌లో విప్లవ విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా ఉన్న వరంగల్ లోని చంద్రాకాంతయ్య స్మారక కళాశాలకు (సి.కె.ఎం) 1975 నుంచి 1979 వరకు ప్రొఫెసర్ జయశంకర్ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ఆ ఎమర్జెన్సీ కాలంలో ఆయన అనేక మంది విద్యార్థుల్ని మరియు అధ్యాపకుల్ని నిర్బంధం నుండి కాపాడారు. ప్రొఫెసర్ జయశంకర్ 1979 నుండి 1981 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గాను, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గాను, 1991 నుంచి 1994 వరకు సీఫెల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ గాను బాధ్యతలు నిర్వహించారు.

**తెలంగాణ మలిదశ ఉద్యమంలో....!**

1969 లో తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమానికి మరియు 1996 లో ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ నాయకత్వం వహించి ముందుండి నడిపారు. 1999 లో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ ను ఏర్పాటు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణ సమస్యలపై పరిశోధన, ప్రచురణలో భాగమైన తెలంగాణ అధ్యయన కేంద్రానికి ఛైర్మన్ గాను ఆయన పనిచేశారు. అసంఘటిత రంగంలోని సంస్థల జాతీయ కమిషన్‌లో సభ్యుడిగాను 2004--2006 వరకు ఆయన కొనసాగారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు ప్రొఫెసర్ జయశంకర్ మార్గదర్శకులుగా వ్యవహరించి తెలంగాణ రాష్ట్ర సాధనకు 'సరికొత్త ఊపిరి'ని అందించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై నియమించబడ్డ అనేక కమిటీలకు గణాంకాలతో సహా పలు నివేదికలు ఆయన అందించారు.

**వివిధ భాషలపై అవగాహన ఉన్న..!**

తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో విశేష ప్రావీణ్యం ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ 'ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత'ను నొక్కి చెప్తూ తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్, వక్రీకరణలు - వాస్తవాలు, తల్లడిల్లుతున్న తెలంగాణ (వ్యాస సంపుటి) తదితర రచనలు చేశారు. ప్రపంచమంతా పరివ్యాప్తమయ్యేలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ఆయన అనేక వ్యాసాలు రాశారు. అలాగే ఉపన్యాసాల ద్వారా కూడా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పలు జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద గళం విప్పారు.

**తెలంగాణ సిద్ధార్థ కర్తగా..!**

ప్రొఫెసర్ జయశంకర్‌ను అందరూ 'తెలంగాణ సిద్ధాంతకర్త'గా భావించేవారు. కాని 'నన్ను ఎప్పుడూ నేను సిద్ధాంతకర్తగాను భావించుకోలేదు. నేను తెలంగాణ సిద్ధాంతకర్తను కాను. నన్ను ఆ విధంగా సంభోదించకండి' అని ఆయన అనేక సందర్భాల్లో పేర్కొన్ననూ ఆయన జనం నోళ్లలో 'తెలంగాణ సిద్ధాంతకర్త'గా ప్రతిధ్వనిస్తూనే ఉన్నారు. 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్లారా చూసిన తర్వాతే చనిపోవాలి' అని ప్రొఫెసర్ జయశంకర్ తన సన్నిహితుల వద్ద తరచుగా ప్రస్తావించేవారు. కాని ఆయన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కాకముందే 2011 జూన్ 21 నాడు మరణించారు. తన జీవితాన్ని యావత్ తెలంగాణ ప్రజానీకం కోసం అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం తుదిశ్వాస విడిచేవరకు ఉద్యమించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మహోజ్వలంగా వెలుగొందుతూనే ఉన్నారు. అంతే కాకుండా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలకు ఆయన ఒక 'దారిదీపం'లా ప్రభవిస్తున్నారు. అంతిమంగా ప్రగతిశీల తెలంగాణ ప్రజానీకం భౌగోళిక తెలంగాణాని బద్దలు కొట్టి 'ప్రజాస్వామిక తెలంగాణ'ని సాకారం చేసే దిశగా ఉద్యమించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే ఉత్తమ విద్య

**జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం**

**తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ**

**ఉత్తమ ఫలితాలు, పెరుగుతున్న అడ్మిషన్లతో ప్రభుత్వ కళాశాలలకు ఆదరణ**

**విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన**




**కామారెడ్డి రూరల్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, ప్రభుత్వ కళాశాలల్లో చేరిన ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసి వారి విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అనుభవం గల అధ్యాపకులు ఉండటంతో పాటు ప్రణాళికాబద్ధంగా బోధన జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనాలు వంటి అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ విద్యా సంవత్సరంలో తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలను సాధించడం అభినందనీయమని పేర్కొన్న ఆయన, కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరగడం సంతోషకరమని అన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు నాయకత్వంలో అధ్యాపకులు సమిష్టిగా కృషి చేస్తూ కళాశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల పెంపుకు, అడ్మిషన్ల వృద్ధికి విశేషంగా శ్రమిస్తున్నారని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా నిరుపేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు వంటి సౌకర్యాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలో ప్రణాళికాబద్ధంగా బోధన జరుగుతోందని, విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరై మంచి ప్రతిభ కనబరిచి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. అధ్యాపకులు కూడా విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని, చదువుతో పాటు పోటీ పరీక్షలకు కూడా సిద్ధం చేసే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంతోష్, వీరేశం, మల్లేశం, శ్రీకాంత్, సతీష్ చంద్ర, శ్రీనివాస్, సరస్వతి, మనీష, హారిక, కళాశాల సిబ్బంది నర్సయ్య, సోటేరియా, లక్ష్మి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం పిలుపునిచ్చారు.

# యూరియా కొరత లేకుండా కేంద్రాల్లో తగిన స్టాక్ ఉండాలి

**రైతులకు యాప్‌పై అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన**



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 20. (ప్రజాజ్యోతి)** జిల్లాలో రైతులకు యూరియా ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో తగిన నిల్వలు ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్, సహకార శాఖ అధికారులతో తన ఛాంబర్ లో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వర్షాకాల సాగు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా, ఇతర ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎరువుల సరఫరా, నిల్వలు, పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు. రైతులు ఎరువుల లభ్యత, పంపిణీ వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం అందుబాటులో ఉంచిన యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో యూరియా నిల్వలు, అవసరాలు, సరఫరా పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్,వ్యవసాయ శాఖ అధికారులు, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు, సహకార శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్‌గా నమోదైన వ్యక్తి మృతదేహం అటవీ ప్రాంతంలో లభ్యం





**గాంధారి, జూన్ 20 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని గుర్జల్ గ్రామానికి చెందిన పోచయ్య (60) మృతదేహం బ్రాహ్మణపల్లి అటవీ ప్రాంతంలో లభ్యమైన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోచయ్య కనిపించడం లేదని శుక్రవారం గాంధారి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో శనివారం బ్రాహ్మణపల్లి అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. విచారణలో మృతుడు గుర్జల్ గ్రామానికి చెందిన పోచయ్యగా గుర్తించారు. అనంతరం మృతదేహానికి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు గాంధారి ఎస్ఐ మహేందర్ తెలిపారు.

# భూ వివాదం నేపథ్యంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ

**ఇరు వర్గాలపై కేసు నమోదు.. శాంతిభద్రతల కోసం ప్రత్యేక నిఘా**

**ఎస్. ఐ మహేందర్**

**గాంధారి, జూన్ 20 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నేరల్ తండా గ్రామంలో భూమి సంబంధిత వివాదం నేపథ్యంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న ఘటనపై గాంధారి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఈ ఘటనలో జాలం సింగ్ వర్గం మరియు బాల్ సింగ్ వర్గానికి చెందిన వ్యక్తులు పరస్పరం గొడవకు దిగినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అందిన ఫిర్యాదులు, ప్రాథమిక విచారణ ఆధారంగా ఇరు వర్గాలపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ వివాదాలు లేదా వ్యక్తిగత తగాదాల విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని, సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజలు పరస్పర సహకారంతో గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని, గొడవలు, దాడులు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేందర్ హెచ్చరించారు. ఎలాంటి వివాదాలు తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మాచారెడ్డి గంగమ్మతల్లి ఆలయానికి ?75,000/- విరాళం

**- మాజీ ఎంపీపీ లోయపల్లి అనిత -- నర్సింగ్ రావు దంపతులు**



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 20. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి గ్రామంలో శ్రీ గంగాదేవి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహోత్సవానికి విచ్చేసిన మాజీ ఎంపీపీ లోయపల్లి అనిత -- నర్సింగ్ రావు దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం రూ.75,000/- నగదు విరాళాన్ని అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. వారి ఉదార సహకారానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన లోయపల్లి అనిత -- నర్సింగ్ రావు దంపతులకు గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి మరియు గంగా పుత్ర సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, గంగా పుత్ర సంఘం సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం

# గ్రామ భద్రతకు సీసీ కెమెరాలే కీలకం



**?కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి )** జూన్ 20: ?ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు "మన ఊరు -- మన భద్రత, మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామంలో నిఘా కెమెరాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఉప నిరీక్షకులు సి. హెచ్. సతీష్ పాల్గొని గ్రామస్థులకు నిఘా కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. నిఘా వ్యవస్థలు గ్రామ భద్రతను పెంపొందించడంలో, నేరాల నివారణలో, అనుమానాస్పద వ్యక్తులు మరియు సంఘటనలను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

?అలాగే నిఘా కెమెరాలు 24 గంటల పర్యవేక్షణ ద్వారా సంఘవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో పోలీసులకు ఎంతో సహాయపడతాయని, ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్లు, వ్యాపార సంస్థలు మరియు ప్రధాన కూడళ్ల వద్ద నిఘా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్థులు పాల్గొని, గ్రామ భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రమోషన్‌తో కామారెడ్డి మండలానికి శాశ్వత ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన హెప్సిబా రాణి

**ఇన్‌చార్జి అధికారిగా సమర్థ సేవలకు గుర్తింపు**

**క్యాసంపల్లి సర్పంచ్ అడపా శ్యామ్ ఆధ్వర్యంలో సన్మానం**

**కామారెడ్డి, రూరల్ జూన్ 20 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలో గత కొంతకాలంగా ఇన్‌చార్జి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించిన హెప్సిబా రాణికి ప్రభుత్వం ప్రమోషన్ కల్పించింది. ఈ ప్రమోషన్‌లో భాగంగా ఆమె నేడు కామారెడ్డి మండలానికి శాశ్వత ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ ఆధ్వర్యంలో ఆమెకు ఘన సన్మానం నిర్వహించి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. హెప్సిబా రాణి ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఉన్న సమయంలో మండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఉపాధి హామీ పనులు, తాగునీటి సమస్యల పరిష్కారం, గ్రామీణ మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ఆమెకు శాశ్వత పదవి రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ అడపా శ్యామ్ మాట్లాడుతూ, "హెప్సిబా రాణి ఇన్‌చార్జి అధికారిగానే కాకుండా పూర్తి స్థాయి ఎంపీడీవోగా వ్యవహరించారు. ఆమె సేవలను ప్రభుత్వం గుర్తించి శాశ్వత పదవిని అప్పగించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆమె నాయకత్వంలో కామారెడ్డి మండలం మరింత అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకం ఉంది. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామీణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది" అని అన్నారు. హెప్సిబా రాణి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి శాశ్వత బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించేందుకు నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు.

సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ఇన్‌చార్జి బాధ్యతల్లోనే విశేష ప్రతిభ కనబరిచిన హెప్సిబా రాణి శాశ్వత ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం మండలానికి శుభపరిణామమని అన్నారు. ఆమె పరిపాలనా అనుభవం, పనితీరు వల్ల గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్, శబ్దిపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ రవి, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొని హెప్సిబా రాణికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమోషన్‌తో కొత్త బాధ్యతలు -- మరింత అభివృద్ధిపై ఆశలు శాశ్వత ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన హెప్సిబా రాణి నాయకత్వంలో కామారెడ్డి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు ఆకాంక్షించారు. ఆమెకు లభించిన ఈ పదోన్నతి వ్యక్తిగత విజయమే కాకుండా సమర్థవంతమైన పరిపాలనకు దక్కిన గుర్తింపుగా పలువురు అభివర్ణించారు. గ్రామీణాభివృద్ధి, ప్రజాసేవ పట్ల అదే అంకితభావంతో పనిచేసి కామారెడ్డి మండలాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్ల అమలులో కామారెడ్డి జిల్లా విశిష్ట ప్రగతి

**గ్రౌండింగ్‌లో రాష్ట్రంలో 2వ స్థానం**

**మంజూరులో 4వ స్థానం**

**పూర్తయిన ఇళ్ల నిర్మాణాలు, లబ్ధిదారుల చెల్లింపుల్లో 8వ స్థానం**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 20. (ప్రజాజ్యోతి)** నిరంతర పర్యవేక్షణ తో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో కామారెడ్డి జిల్లా రాష్ట్ర స్థాయిలో విశిష్ట ప్రగతిని నమోదు చేసుకుంది. పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జిల్లా పలు విభాగాల్లో అగ్రస్థానాల్లో నిలిచింది.

జిల్లాలో మొత్తం 12,090 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, మంజూరులో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో 4వ స్థానం సాధించింది. అలాగే 10,945 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి చేసి 90.52 శాతం ప్రగతితో రాష్ట్రంలో 2వ స్థానం పొందింది. గ్రౌండింగ్ పూర్తయిన ఇళ్లలో 6,077 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, పూర్తయిన ఇళ్ల నిర్మాణాల విభాగంలో జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం దక్కించుకుంది. నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తోంది. ఇప్పటికే లబ్ధిదారులకు రూ.238.77 కోట్లు విడుదల చేయగా, లబ్ధిదారులకు చెల్లింపుల పురోగతిలో కూడా కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం సాధించింది. అదేవిధంగా, గృహ నిర్మాణాలకు ఆర్థిక సహకారం అందించేందుకు 2,365 మంది లబ్ధిదారులకు రూ.31.97 కోట్లు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలుగా అందజేశారు. బ్యాంకుల సహకారంతో మరింత మంది లబ్ధిదారులకు రుణ సదుపాయం కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల ఫేజ్--2 అమలుకు సంబంధించి కూడా జిల్లా యంత్రాంగం ముందస్తు సన్నాహాలు చేపట్టింది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించాలనే ప్రభుత్వ లక్ష్య సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం



చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

# ఎల్లాపూర్ తండా యువకుడి విజయం

**ప్రపంచ పర్వత శిఖరాలపై కామారెడ్డి జెండా ఎగురవేస్తున్న విస్లావత్ బన్నీ**

**మౌంట్ కిలిమంజారో నుంచి మౌంట్ కియాగర్ వరకు విజయయాత్ర**

**6,100 మీటర్ల ఎత్తైన మౌంట్ కియాగర్ శిఖరాన్ని అధిరోహించి మరో అరుదైన ఘనత**

**గ్రామ పంచాయతీ, ప్రజాప్రతినిధుల సహకారంతో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న యువ పర్వతారోహకుడు**

**కామారెడ్డి రూరల్ జూన్ 20 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం గుండారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్లాపూర్ తండాకు చెందిన యువ పర్వతారోహకుడు విస్లావత్ బన్నీ తన అసాధారణ ప్రతిభతో దేశ, విదేశాల్లో కామారెడ్డి జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేస్తున్నారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన, కఠినమైన శిక్షణ, అంకితభావం, పట్టుదల, ధైర్యసాహసాలతో ప్రపంచంలోని ఎత్తైన పర్వత శిఖరాలను అధిరోహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తాజాగా ఆయన 6,100 మీటర్ల (20,026 అడుగులు) ఎత్తైన మౌంట్ కియాగర్ (ఖఖుస్త్రుతీ) శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. మంచుతో కప్పబడిన అత్యంత క్లిష్టమైన మార్గాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఆక్సిజన్ కొరత వంటి ఎన్నో సవాళ్లను అధిగమించి శిఖరాన్ని చేరుకోవడం ఆయన సాహసోపేతమైన ప్రయాణానికి నిదర్శనంగా నిలిచింది. ఇప్పటికే విస్లావత్ బన్నీ ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, సిక్కింలోని మౌంట్ ఆల్డ్–22, లడాఖ్‌లోని మౌంట్ కాంగ్ యత్సే శిఖరాలను విజయవంతంగా అధిరోహించి తన ప్రతిభను నిరూపించారు.



ఇప్పుడు మౌంట్ కియాగర్ విజయంతో అంతర్జాతీయ స్థాయిలో మరోసారి తన సామర్థ్యాన్ని చాటిచెప్పారు. వరుస విజయాలతో ఆయన కామారెడ్డి జిల్లా పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గర్వంగా నిలబెడుతున్నారు. ఈ సందర్భంగా విస్లావత్ బన్నీ మాట్లాడుతూ, తాను సాధించిన ప్రతి విజయానికి తన కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల సహకారమే ప్రధాన కారణమని అన్నారు. గ్రామ ప్రజలు ఇచ్చిన ప్రోత్సాహం తనకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. తన గత పర్వతారోహణ యాత్రలకు ఆర్థికంగా, నైతికంగా సహకరించి ప్రోత్సహించిన మాజీ సర్పంచ్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తాజా మౌంట్ కియాగర్ యాత్ర విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్, వార్డు సభ్యుడు విస్లావత్ రాజు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

"మీ అందరి సహకారం, ఆశీస్సులు, ప్రోత్సాహం వల్లనే నేను ప్రపంచంలోని అత్యున్నత శిఖరాలను అధిరోహించగలుగుతున్నాను. భవిష్యత్తులో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరాలతో పాటు మరిన్ని అంతర్జాతీయ పర్వత శిఖరాలను అధిరోహించి మా ఎల్లాపూర్ తండా, గుండారం గ్రామం, కామారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, భారతదేశానికి మరింత గౌరవం తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను" అని బన్నీ అన్నారు. విస్లావత్ బన్నీ సాధించిన ఈ ఘన విజయంపై గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, యువత హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక యువకుడు అంతర్జాతీయ స్థాయిలో పర్వతారోహణలో విజయాలు సాధించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు క్రీడా శాఖ ఇలాంటి ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి ఆర్థిక సహాయం, ఆధునిక శిక్షణ, ప్రోత్సాహం అందించాలని కోరారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, విస్లావత్ బన్నీ సాధించిన విజయాలు ఎల్లాపూర్ తండా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి పనిచేస్తే ప్రపంచ స్థాయిలో కూడా విజయాలు సాధించవచ్చని బన్నీ నిరూపించారని కొనియాడారు.

ఎల్లాపూర్ తండా నుంచి ప్రపంచ శిఖరాల వరకు...

ఎల్లాపూర్ తండాలో జన్మించిన విస్లావత్ బన్నీ నేడు ప్రపంచ పర్వత శిఖరాలపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తూ కామారెడ్డి జిల్లా పేరును అంతర్జాతీయ వేదికపై నిలబెడుతున్నారు. ఆయన సాధించిన విజయాలు కేవలం వ్యక్తిగత విజయాలు మాత్రమే కాకుండా గ్రామీణ యువతకు స్ఫూర్తినిచ్చే చరిత్రగా నిలుస్తున్నాయి. రానున్న రోజుల్లో ప్రపంచంలోని మరిన్ని అత్యున్నత శిఖరాలను అధిరోహించి భారతదేశానికి మరిన్ని కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని జిల్లా ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారు.

# వీడియో కాల్ ద్వారా జాతీయ లోక్ అదాలత్ లో కేసు

పరిష్కారం న్యాయమూర్తి సాయి శివ..



**ప్రజా జ్యోతి బోధన్ జూన్. 20...** బోధన్ న్యాయస్థానం లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తి సాయిశివ కోర్ట్ కు హాజరు కాలేని మహిళా కేసు లో బాధిత మహిళతో ఫోన్ ద్వారా వీడియో కాల్ లో మాట్లాడి కేసు ని రాజీ చేశారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రజల పక్షాన పనిచేస్తుంది అనడానికి , బాధితుల పక్షాన న్యాయస్థానాలు పని చేస్తాయి అనడానికి ఈ సంఘటన చక్కటి ఉదాహరణ గా నిలిచింది

# వాహనాలు నడిపేటప్పుడు ప్రజలు తప్పకుండా హెల్మెట్ ధరించాలి పోలీసుల అవగాహన సదస్సు.



**కోటగిరి, జూన్ 20, ప్రజా జ్యోతి.**కోటగిరి మండల కేంద్రంలోని గ్రామ ప్రజలకు యువకులకు వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్సై శ్రీనివాస్ శనివారం సూచించారు. ప్రజలు యువకులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెల్మెట్లు ధరించి ఆత్మ రక్షణ కాపాడుకోవాలని ఎస్సై వివరించారు ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే నష్టపోయేది మీరేనని కుటుంబాలు రోడ్డున పాలవుతాయని వాటిని గుర్తించుకొని పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు పిల్లలకు హెల్మెట్ ధరించి జాగ్రత్తగా నడపమని సూచనలు తల్లిదండ్రులు పిల్లలకు చెప్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి గ్రామ ప్రజలు యువకులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల తెలంగాణలో వేటా కార్యకలాపాలు ప్రారంభం

**హైదరాబాద్ :** వుమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) ఇండియా సంస్థను ఈ నెల జూన్ 24న తెలంగాణలో లాంచ్ చేయనున్నారు. వేట ఇండియా ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సమ్మిట్ జరగనుంది. ఈ నేపథ్యంలో సమ్మిట్ పోస్టర్ను వేట ఇండియా ఫౌండర్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి బంజారాహిల్స్ లో లాంచ్ చేశారు. ఝాన్సీ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థిని ల కోసం ఏర్పాటు చేసింది వేట. వుమెన్ ఎంపవర్ మెంట్ తెలుగు అసోసియేషన్. రాజకీయ పార్టీలతో సంబంధం లేదు. మహిళలు బయటికి రావడానికి ఇంకా భయపడుతున్నారు. సమస్యలు రాగానే ఆడవాళ్ళు సూసైడ్ చేసుకుంటున్నారు.లివబిజీ ఒక కౌన్సిలింగ్ సెంటర్ లాగా, స్కిల్ సెంటర్ ,ఎడ్యుకేషన్, హెల్త్, ఎంటర్ ప్రినర్ షిప్ , ఎంప్లాయ్ మెంట్, సోషల్ ఎంపవర్ మెంట్ మహిళలకు విద్యార్థినులకు లివబిజీ ఒక ప్లాట్ ఫామ్ లాగా ఉపయోగపడుతుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ లాగా మా నియోజక వర్గంలో 62 మందికి లివబిజీ ట్రస్ట్ ద్వారా వవవ సర్జరీలు చేశాము.ప్రతి నియోజక వర్గం లో లివబిజీ వాలంటీర్ ఏర్పాటు చేస్తాము. ప్రభుత్వ స్కూల్ లలో సానిటరీ న్యాప్ కీన్స్ ఇస్తాము. స్వశక్తి గా మహిళలు ఎదగడానికి ఈ ట్రస్ట్ ఉపయోగపడుతుంది. చిన్న ఉద్యోగం పెద్ద ఉద్యోగం అని కాదు మహిళలు పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు.

## "నేనుసైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

గంజాయి,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలి

గంబిరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా శనివారం గంభిరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ .....ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తు బాధితులకు చట్టపరిధి లో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారునేనుసైతం కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు నేరాల నియంత్రణలో కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శిస్తు ప్రజలతో మమేకం అవుతూ సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు గంజాయి , డ్రగ్స్ వలన కలుగు అనర్థాలపై విస్తృతంగా అగహన కల్పించాలన్నారు.గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, ప్రస్తుతం వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# నడిమి తండా అభివృద్ధికి మరో ముందడుగు

**రూ.10 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ నిధుల మంజూరు**

**గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది**

**ఎమ్మెల్యేకు సర్పంచ్, ప్రజాప్రతినిధులు, తండా వాసుల కృతజ్ఞతలు**

కామారెడ్డి రూరల్ జూన్ 20 (ప్రజా జ్యోతి): కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని నడిమి తండా గ్రామపంచాయతీ అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడంతో తండా వాసుల్లో ఆనందం నెలకొంది. ఈ నిధులతో గ్రామంలోని ప్రధాన రహదారిని సీసీ రోడ్డు రూపంలో అభివృద్ధి చేయనుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో బురద, గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే విద్యార్థులు, రైతులు, మహిళలు, వృద్ధులు, అత్యవసర సేవల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మి, ఆమె భర్త షేర్ సింగ్, ఉపసర్పంచ్ సునీత--రమేష్, వార్డు సభ్యులు దూప్ సింగ్, పెంట్యా, మాజీ సర్పంచ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందిస్తూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని అన్నారు.

వారు మాట్లాడుతూ, "నడిమి తండా అభివృద్ధికి రూ.10 లక్షల సీసీ రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు తండా ప్రజలందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. గ్రామాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సహకరిస్తున్న ఆయనకు మా తండా ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు" అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో నియోజకవర్గంలోని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు, విద్యా సంస్థలు, అంగన్‌వాడీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ కోట్ల రూపాయల నిధులు మంజూరు అవుతున్నాయని ప్రజాప్రతినిధులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలుగుతుందని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని తండా



వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని వారు అధికారులను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి, షేర్ సింగ్, ఉపసర్పంచ్ సునీత--రమేష్, వార్డు సభ్యులు దూప్ సింగ్, పెంట్యా, మాజీ సర్పంచ్ వినోద్ కుమార్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, తండా వాసులు పాల్గొని ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

"అభివృద్ధే లక్ష్యం -- ప్రజాసేవే ధ్యేయం" గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని, నడిమి తండాకు రూ.10 లక్షల సీసీ రోడ్డు మంజూరు చేయడం గ్రామ చరిత్రలో మరో అభివృద్ధి మైలురాయిగా నిలుస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా గ్రామానికి మరిన్ని అభివృద్ధి పనులు మంజూరు చేసి నడిమి తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తండా ప్రజలందరూ ఎమ్మెల్యేను కోరారు.

# యూరియా పై కర్షకుల కడుపు మంట

**ఖరీఫ్ సీజన్ అందని యూరియా**

**అప(హ)సోపాల యాప్..!**

**ఒక నిమిషంలో స్టాక్ నిల్..!**

**మండిపడ్డ రైతులు రైతు వేదికలో ఉద్రిక్తత**

**తక్షణమే చేరుకున్న అధికార యంత్రాంగం**





రామారెడ్డి జూన్ 20 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం ఆన్లైన్ యూరియా ఫర్టిలైజర్ ఆప్ ద్వారా యూరియా పంపిణీ జరిగింది. కొందరు రైతులకు తెలియని సందర్భంలో వారికోసం రైతు వేదికలో ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అధికారులు రైతులు పాల్గొని యూరియా ఆప్ ఎలా వినియోగించాలి. ఎలా బుక్ చేసుకోవాలి. అనే విధానం పై రైతుల సమస్యలను నివృత్తి చేశారు. తదుపరి రెండో దఫా యూరియా పంపిణీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆన్లైన్లో అప్లోడ్ అవుతుందని రైతులు ఫర్టిలైజర్ యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని ముందుగానే సమాచారం వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

**రైతుల వివరణ..!**

ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేయడంతో కేవలం ఒక్క నిమిషంలోనే 840 సంచుల యూరియా అయిపోవడంతో నిరక్షరాస్యులైన రైతులు రైతువేదికకు చేరుకుని అధికారులను నిలదీశారు.

ఆవేశం పట్టలేని రైతులు రైతువేదిక లోని ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఒక్క నిమిషంలోనే యూరియా అయిపోతే నిరక్షరాస్యులైన రైతులు ఎటు పోవాలని యాప్ ద్వారా కాకుండా షాపుల ద్వారా యూరియా పంపిణీ చేయాలని అధికారులతో విన్నవించారు.

**నిమిషాల వ్యవధిలోనే..!**

మధ్యాహ్నం మూడు గంటలకు యూరియా పంపిణీ ఆన్లైన్లో కనిపించి కనిపించగానే నో స్టాక్ సుమారు ఒక నిమిషం 14 సెకండ్లలోపే 840 బ్యాగులు బుక్ అయినట్లు తదుపరి నో స్టాక్ కనిపించడంతో రైతులకు కోపోద్రికంతో మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు చేరుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు రైతులు ఆగ్రహంతో రైతు వేదికలోని ఫర్నిచర్ ని ధ్వంసం చేశారు.

**అపోహల యాప్..!**

ప్రస్తుతం రైతులకు అందిస్తున్న యూరియా యాప్ ద్వారా మాత్రమే బుక్ చేసుకొని తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు అయితే రైతులకు అవగాహన లేని సందర్భంగా యూరియా బుక్ చేసుకోవడం ఇబ్బందిగా మారింది ఇదే తరుణం లో యూరియా నిమిషాల వ్యవధిలోను నో స్టాక్ చూపించడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అవగాహన లేని రైతులు ఈ యొక్క యాప్ పై అపోహలు వెల్లువెత్తుతున్నాయి.

**వ్యవసాయ శాఖ కార్యాచరణ..!**

ప్రభుత్వ ఆదేశానుసారం ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా ను బుక్ చేసుకునే విధానంపై ఆన్లైన్ ద్వారా టెలికాన్ ప్రెస్ ద్వారా అదేవిధంగా రైతువేదికలో సమావేశాల సందర్భంగా రైతులకు సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. అయితే అవగాహన లేని రైతులలో కొందరికి చిన్న ఫోన్లు వాడడం వలన స్మార్ట్ ఫోన్లో ద్వారా బుక్ చేసుకునే సమయంలోనే యూరియా నో స్టాక్ అవటం ద్వారా కోపోద్రేకంతో రైతులు రైతు ఆగ్రహంతో వేదికలోని ఫర్నిచర్ ధ్వంసం చేయడం జరిగింది.

**తక్షణమే అధికారులు స్పందన..!**

జరిగిన సందర్భాన్ని అధికారులకు తెలియగానే రైతు వేదిక ప్రాంగణానికి చేరుకొని రైతులతో ముఖాముఖి మాట్లాడి యూరియా యాప్ గురించి తెలపడం జరిగింది. రైతులకు అందరికీ సరిపడే యూరియాను ప్రభుత్వ నిబంధనల మేరకు కచ్చితంగా అందించడం జరుగుతుందని ఎవరు కూడా అపోహ పడవద్దు అదేవిధంగా రైతుల కొంచెం శాంతియుతంగా ఉండాలి. ఏదైనా సమస్య తలెత్తినట్లయితే వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తుగానే యూరియా బుకింగ్ టైం ను ముందస్తుగానే తెలుపుతున్నారు. రైతులు తమ యొక్క సమయాన్ని కేటాయించుకొని యూరియా బుకింగ్ చేసుకోవాలని రైతులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గిరి, వ్యవసాయ అసిస్టెంట్ ఏడిఏ, ఏఈఓ రాకేష్, గ్రామ సర్పంచ్ ప్రవీణ్, రైతులు తదితరులు ఉన్నారు.

# ఆదర్శ గ్రామ నిర్మాణమే లక్ష్యం

**తిమ్మక్కపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధికి ప్రత్యేక కమిటీల ఏర్పాటు**

**విద్య, ఆరోగ్యం, రైతు సంక్షేమం, విద్యుత్, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ గ్రామం దిశగా కీలక నిర్ణయాలు**

**సర్పంచ్ గుర్రాల లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామస్థులు, అన్ని పార్టీల నాయకులు, యువత, ఐకేపీ సంఘాల ప్రతినిధుల సమక్షంలో విస్తృత సమావేశం**

**కామారెడ్డి రూరల్ జూన్ 20, ప్రజా జ్యోతి:** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాకే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కామారెడ్డి మండలం తిమ్మక్కపల్లి గ్రామంలో నేడు గ్రామస్థుల సమక్షంలో విస్తృత స్థాయి గ్రామాభివృద్ధి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ భవిష్యత్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకుంటూ వివిధ రంగాలకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యుత్, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ సేవలు, యువత అభివృద్ధి, మహిళా సాధికారత, గ్రామ సౌందర్యీకరణ వంటి అంశాలపై ప్రత్యేక చర్చ జరిగింది. గ్రామ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, ప్రతి కుటుంబానికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ఈ కమిటీల ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. గ్రామంలోని ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందేలా విద్యా కమిటీ పనిచేయాలని, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఆరోగ్య కమిటీ గ్రామంలో పరిశుభ్రత, తాగునీరు, వ్యాధుల నివారణ, ఆరోగ్య శిబిరాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. రైతు కమిటీ సాగునీరు, పంటల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రైతులకు సాంకేతిక అవగాహన కల్పించడం వంటి అంశాలపై పనిచేయనుంది. అలాగే గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రతి వీధికి మెరుగైన విద్యుత్ సౌకర్యాలు, వీధి దీపాలు, విద్యుత్ అంతరాయాల నివారణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంగా రహదారుల వెంట భారీ ఎత్తున సుమారు రెండు లక్షల కొబ్బరి మొక్కలను దశలవారీగా నాటాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలు కలిగేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను గ్రామ ప్రజలే స్వీకరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తిమ్మక్కపల్లిని లి"డిజిటల్ మోడల్ విలేజ్"లిగా అభివృద్ధి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. గ్రామపంచాయతీ సేవలను డిజిటల్ విధానంలో అందుబాటులోకి తీసుకురావడం, ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్ ద్వారా ప్రజలకు చేరవేయడం, విద్యార్థులకు డిజిటల్ విద్యా సౌకర్యాలు కల్పించడం, గ్రామంలో సీసీ కెమెరాలు, డిజిటల్ సమాచారం వ్యవస్థలు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించి కార్యాచరణ రూపొందించారు.



ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గుర్రాల లక్ష్మి ఉపసర్పంచ్, గొర్రె పరమేశ్వర్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కుల సంఘాల పెద్దలు, ఐకేపీ సంఘాల అధ్యక్షులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామాభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధి అనేది ఒక్క ప్రజాప్రతినిధుల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి గ్రామస్థుడు భాగస్వామి కావాలి. ప్రజల సహకారంతో తిమ్మక్కపల్లిని విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యావరణం, డిజిటల్ సేవలు, పారిశుద్ధ్యం వంటి అన్ని రంగాల్లో జిల్లాకే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం. గ్రామాభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేస్తాం" అని తెలిపారు. సమావేశం చివరలో గ్రామాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కమిటీలు నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ, సమస్యలను గుర్తించి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యమవుతుందని, తిమ్మక్కపల్లిని తెలంగాణలోనే ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో తన కుమార్తె చేర్పించిన సర్పంచ్ తాండ ఉపసర్పంచ్: రామచంద్ర నాయక్



**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 20** సరికొండ మండలం కొండాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో సర్పంచ్ తాండ ఉపసర్పంచ్ రామచంద్రనాయక్ తన కుమార్తె వైష్ణవి చేర్పించారు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచేలా ఆయన తీసుకున్న నిర్ణయం గ్రామ ప్రజలందరికి ఆదర్శంగా నిలిచింది ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు ఉన్నందువల్ల తన కుమార్తెను ప్రైవేటు స్కూల్ నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనిఉపసర్పంచ్ రామచందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాండ సర్పంచ్ శోభ జీవన్ నాయక్, కేతావత్ రామ్, ఉపాధ్యాయులు మోతిలాల్, మోజిరం పాల్గొన్నారు

## మహబూబ్ నగర్ త్రిబుల్ ఐటీ లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థిని.. గోగు కార్తీక



**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 20** పిఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థిని గోగు కార్తీక ప్రతిష్టాత్మక త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం అభినందనీయమని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు. ఆసాధారణ ప్రతిభ కనపరిచి గోగు కార్తీక ప్రతిభకు గుర్తింపుగా రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ మహబూబ్ నగర్ లో ప్రవేశానికి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో పదవ తరగతి గోగు కార్తీక చదువుకొందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ కష్టపడి త్రిబుల్ ఐటీ సీట్ సాధించడం పి.ఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల కు, సిరికొండ మండలానికి గర్వకారణంగా నిలిచిందని ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన గోగు కార్తీక కు ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థులు కొండూరు గ్రామస్తులు ఘనంగా అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను గోగు కార్తీక అధిరోహించాలని వారు ఆకాంక్షించారు, మొత్తం 7 గురు విద్యార్థులు ఈ సంవత్సరం ××ఖ కి ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు

## కొండాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన: సర్పంచ్ నిరటి మానస శ్రీధర్



**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 20** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రంల ను తనిఖీ చేసిన సర్పంచ్ నీరటి మానస శ్రీధర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసి చదువుతోపాటు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు చేశారు మధ్యాహ్న భోజనం పర్యవేక్షించారు. అంతేకాకుండా విద్యార్థులు చదువులో రాణించాలని ఆమె తెలిపారు అంగన్వాడీ కేంద్రంలో సందర్శించి అంగన్వాడి కేంద్రాల్లో చిన్నపిల్లలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అంగన్వాడీ టీచర్లను ఆమె కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు

# గర్గుల్ గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చొరవ

**లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ (కామారెడ్డి ఆర్డీవో)ను కలిసి గ్రామ సమస్యలపై సమగ్ర వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్**

**ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం**

**అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి**



**కామారెడ్డి రూరల్ జూన్ 20, ప్రజా జ్యోతి:** గ్రామాభివృద్ధే పరమావధిగా, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్ లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ (కామారెడ్డి ఆర్డీవో)ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజలు రోజువారీగా ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి పనుల్లో ఉన్న జాప్యం, గ్రామానికి అత్యవసరంగా అవసరమైన మౌలిక వసతులు, ప్రభుత్వ నిధుల అవసరం వంటి విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున సమగ్ర వినతిపత్రాన్ని అందజేస్తూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రకటిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గర్గుల్ గ్రామంలో కూడా సమర్థవంతంగా అమలు కావాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్ గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా వివరిస్తూ, తాగునీటి సరఫరాను మరింత బలోపేతం చేయడం, ప్రతి కాలనీకి నాణ్యమైన సీసీ రోడ్లు నిర్మించడం, డ్రైనేజీ వ్యవస్థను విస్తరించడం, వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవడం, ప్రతి వీధిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం, గ్రామ పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచడం, చెత్త నిర్వహణకు శాశ్వత వ్యవస్థ ఏర్పాటు చేయడం, పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను అమలు చేయడం వంటి అంశాలను ప్రస్తావించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం, గర్భిణులు మరియు బాలింతలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ యువతకు క్రీడా మైదానం, గ్రంథాలయం, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం, మహిళా సంఘాలకు ప్రోత్సాహం, రైతులకు సాగునీటి సౌకర్యాలు, వ్యవసాయ రహదారుల అభివృద్ధి, పశుసంవర్ధక రంగానికి అవసరమైన వసతులు కల్పించడం వంటి అంశాలను కూడా వినతిపత్రంలో పొందుపరిచారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్లు, రేషన్, తాగునీటి పథకాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, శ్మశానవాటిక, కమ్యూనిటీ హాల్, పంచాయతీ భవనం, అంతర్గత రహదారులు, కాలువలు వంటి అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇప్పటికే మంజూరైన పనులు త్వరగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధి అనేది కేవలం నిర్మాణ పనులతో ముగిసిపోదని, ప్రజల జీవన ప్రమాణాలను పెంచే విధంగా సమగ్ర అభివృద్ధి జరగాలని సర్పంచ్ పేర్కొన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, యువత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ సేవలు, ప్రభుత్వ పథకాల పారదర్శక అమలు వంటి అన్ని రంగాల్లో గ్రామం ముందంజలో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.
వినతిని సానుకూలంగా స్వీకరించిన లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ (కామారెడ్డి ఆర్డీవో) గ్రామానికి సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిశీలించి, అర్హత ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పనులు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్ మాట్లాడుతూ, “గ్రామ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడమే నా ప్రధాన లక్ష్యం. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నాను. గ్రామంలో ప్రతి ఇంటికి మౌలిక సదుపాయాలు చేరే వరకు నా ప్రయత్నం ఆగదు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తాను. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో గర్గుల్ గ్రామాన్ని కామారెడ్డి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా సంకల్పం” అని పేర్కొన్నారు.
చివరగా గ్రామ ప్రజలందరూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ, సామాజిక ఐక్యతకు సహకరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి అనేది ఒక్కరి బాధ్యత కాదని, ప్రజలు--ప్రజాప్రతినిధులు--అధికారులు కలిసి పనిచేసినప్పుడే గర్గుల్ గ్రామం అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# సీఎంసీపై చేస్తున్న ఆరోపణలు నిరాధారం

**మెడికల్ ఆస్పత్రి ప్రతిష్టను దెబ్బతీసే వారిపై చర్యలు తప్పవు – ఆరోపణలను ఖండించిన ఐ ఎం ఎస్ ఆర్ చైర్మన్ షణ్ముగం మహాలింగం**




**నిజామాబాద్ ప్రజాజ్యోతి జూన్ 19** ఐ ఎం ఎస్ ఆర్, సీఎంసీ యాజమాన్యంపై కొందరు వ్యక్తులు చేస్తున్న తప్పుడు, నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఐ ఎం ఎస్ ఆర్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ షణ్ముగం మహాలింగం తెలిపారు. సీఎంసీ మెడికల్ కళాశాల ప్రతిష్టను భంగపరిచేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, 200 కోట్ల పెట్టుబడితో కళాశాల ప్రారంభించేందుకు ప్రయత్నిస్తే దురుద్దేశ పూర్వకంగా ఐ ఎం ఎస్ ఆర్ సంస్థపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఇంటిగ్రేటెడ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షణ్ముగం మహాలింగం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిచ్పల్లి మండలం సుద్దపల్లిలో గల సీఎంసీ మెడికల్ కళాశాల వ్యవహారంలో ఇరువర్గాల మధ్య జరుగుతున్న వివాదాలను ఆయన వివరించారు. సిఎంసి క్యాంపస్లో జరిగిన ఘటనల నేపథ్యంలో ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేయకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఎఫ్ఐఆర్ నం. 176/2026 ద్వారా సీఎస్ఐఐ సంస్థ ప్రతినిధులైన బి.విమల్ సుకుమార్, దయానంద్, కె వి ప్రసాద్, నిబంధనలకు విరుద్ధంగా కళాశాల లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అజ్జ శ్రీనివాస్ తో పాటు మరో ఇద్దరిపై ఈనెల 11న కేసు నమోదైనట్లు తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా కొందరు వ్యక్తులు సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉ ద్దేశంతో అసత్య ఆరోపణలు చేస్తూ తనపై డిచ్పల్లి పోలీస్ స్టేషన్లో మరోసారి తప్పుడు ఫిర్యాదు చేశారని చెప్పారు. తనతో సి ఎస్ ఐ సంస్థ ప్రతినిధులకు మధ్య ఎటువంటి చట్టబద్ధమైన ఎంఓయూ కుదరలేదని, నకిలీ ఐఏఎస్ పేరుతో తాను చలామణి అవుతున్నట్లు ఫిర్యాదు చేశారని వివరించారు. అయితే పోలీసులు ఎలాంటి విచారణ చేపట్టకుండా గతంలో మాదిరిగానే ఏకపక్షంగా వ్యవహరించి తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలియజేశారు. ఇరు వర్గాల మధ్య జరుగుతున్న వివాదాన్ని విచారణ చేపట్టి పరిష్కరించాల్సిన పోలీసులు వివక్ష చూపుతూ నిరాధార ఆరోపణలతో తనపై కేసులు నమోదు చేయడం భావ్యం కాదని అన్నారు. తాము ఇప్పటికే మెడికల్ కళాశాల పునరుద్ధరణకై సుమారు 25 కోట్ల మేరకు నిధులు వెచ్చించామని, ఆర్థిక లావాదేవీల కు సంబంధించిన అన్ని సాక్షాలు తమ వద్ద ఉ న్నాయని డాక్టర్ షణ్ముగళ మహాలింగం స్పష్టం చేశారు. ప్రస్తుతం కొందరు వ్యక్తులు సీఎంసీ పేరును ఉపయోగించి కొందరితో లావాదేవీలు జరిపినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి చర్యలకు ఐ ఎం ఎస్ ఆర్ అనుమతి లేదని తెలిపారు. వైద్య కళాశాల నిర్వహణకు అవసరమైన సామర్థ్యం, అనుభవం, వనరులు ఐఎంఎస్ఆర్కు సమృద్ధిగా ఉన్నాయని, బయటి వ్యక్తుల సహాయం అవసరం లేదన్నారు. తనకు ఐఎంఎస్ఆర్ తరఫున ప్రాతినిధ్యం వహించే అధికారం లేదని కొందరు సీఎంసీ సభ్యులు, డా. అజ్జ శ్రీనివాస్ ఆరోపించడాన్ని తోసిపుచ్చారు. అజ్జ శ్రీనివాస్ పై ఇప్పటికే డిచ్పల్లి పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు కాగా, నాంపల్లి న్యాయస్థానం లో ఐదు కోట్లకు సంబంధించిన చెల్లుబాటు కానీ చెక్కుల విషయంలో మరో క్రిమినల్ వ్యాజ్యం పెండింగుల్లో ఉందన్నారు. కొందరు సీఎంసీ ప్రతినిధులతో పాటు డాక్టర్ శ్రీనివాస్ పై ఇప్పటికే మరోమారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, అవసరమైతే సహకరించిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్టోబర్ 2024 నుంచి సీఎస్ఐ టీఏ మెదక్ డయాసిస్ కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు సిఎంసి క్యాంపస్ లో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గత రెండేళ్లుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సమాజ సేవలను ప్రజలకు వివరించడంతో పాటు సంస్థపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలకు తెలియజేస్తున్నామని ఆయన వివరణ ఇచ్చారు.

## యోగా మతానికి లింక్ చేయవద్దు

**హైదరాబాద్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా భారీ యోగా ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు... యోగా విశిష్టతపై అత్యంత స్పష్టమైన, కీలకమైన వ్యాఖ్యలు చేశారు. యోగాను ఒక మత కోణంలో చూసే వారిపై ఆయన తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. యోగా అనేది ఏ ఒక్క మతానికో, వర్గానికో పరిమితమైంది కాదని... దానికి మతాన్ని ఆపాదించి చూడటం ముమ్మాటికీ మూర్ఖత్వమే అవుతుందని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. “ప్రపంచానికి భారతదేశం అందించిన అత్యంత గొప్ప అమూల్యమైన కానుక యోగా. ఇది కేవలం వ్యాయామం కాదు.. మనిషిని సమగ్ర మనిషిగా మార్చే అద్భుత సాధనం. మానవ చైతన్యానికి, సర్వమానవ సౌభ్రాతృత్వానికి ఇదొక నిదర్శనం. మానసిక ఒత్తిడిని దూరం చేసి, గుండె నిబ్బరాన్ని, ఆధ్యాత్మిక స్థైర్యాన్ని ఇచ్చే ఈ జీవన విధానాన్ని మన పూర్వీకులు మనకు అందించారు. ప్రకృతి ఒడిలో జీవిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటను ప్రతి ఒక్కరూ నిజం చేయాలి” అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ... విశ్వవ్యాప్తంగా యోగాకు వస్తున్న గుర్తింపు మన దేశానికి గర్వకారణమన్నారు. యోగా అనేది మన ప్రాచీన సంస్కృతిలో ఒక భాగమని, నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికీ శారీరక, ఆరోగ్య చింతన ఎంతో అవసరమని పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ... ప్రధాని మోదీ చొరవతోనే 12 సంవత్సరాల క్రితం యోగాకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించిందని, నేడు ప్రపంచ దేశాలన్నీ యోగాను అనుసరిస్తున్నాయని గుర్తు చేశారు. డిప్రెషన్ లాంటి సమస్యలను దూరం చేయడానికి యోగా అద్భుతంగా పనిచేస్తుందని, పిల్లల నుండి పెద్దల వరకు అందరూ దీనిని రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు

## ఇక వానలే వానలు

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రుతుపవనాలు ఎంట్రీ ఇచ్చినా, అక్కడక్కడ మాత్రమే వర్షాలు కురిశాయి.. అయితే, నేటి నుంచి వాతావరణం పూర్తిగా చల్లబడనుందని, ఇరు రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలోని ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలపై వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండబోతోంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వానలు కురుస్తాయి. తెలంగాణలో నేడు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది.

## గురవారెడ్డిపై అట్రాసిటీ కేసు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో వైద్యసర్కిల్‌లో ఊహించని ప్రకంపనలు మొదలయ్యాయి. ఎంతో గౌరవప్రదమైన స్థానంలో ఉంటూ లక్షల మందికి సుపరిచితులైన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గురువారెడ్డి చిక్కుల్లో పడ్డారు. ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. తనను వేధిస్తున్నారని మరో వైద్యుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. జూబ్లీహిల్స్‌లో క్లినిక్ నడుపుతున్న డాక్టర్ సుధీర్ దారా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తన వృత్తిపరమైన ప్రతిష్టను దెబ్బతీసేలా, సమాజంలో తనకున్న గౌరవాన్ని భంగపరిచేలా డాక్టర్ సుధీర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారెడ్డి, ఆయన సహచరులు సోషల్ మీడియా వేదికగా నిర్వహించారని, ఈ క్యారెక్టర్ అస్సాసినేషన్ కేవలం ఇంటర్నెట్‌కే పరిమితం కాకుండా తన ప్రాణాలకే ముప్పుగా మారిందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు తనపై దాడి చేయడానికి వచ్చారని వెల్లడించారు. డాక్టర్ సుధీర్ ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

మనిషి సంపూర్ణ వికాసానికి యోగా ఒక దివ్య ఔషధం



**సిరికొండ ( ప్రజా జ్యోతి )**జూన్ 20ప్రపంచ మానవాళికి శాంతిని చేకూర్చే దివ్యౌషధం యోగా మాత్రమే అని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గడ్డం రాజేశ్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని, అదేవిధంగా ప్రపంచమంతా యుద్ధాలతో, పరస్పర దాడులతో భయానక వాతావరణంలో, భయం గుప్పిట్లో సతమతమవుతోందని, ఇటువంటి పరిస్థితుల్లో యోగా మాత్రమే ప్రజలకు సురక్షిత జీవితాన్ని, ఆరోగ్యాన్ని, సుఖసంతోషాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. అందుకే నేడు ప్రపంచమంతా యోగ సాధనకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రపంచానికంతటికి మన దేశం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భారతీయులమైన మనం తప్పనిసరి యోగాను మన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపల్ సౌమిత్రి యోగ ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల చేత యోగ ఎలా చేయాలో , యోగ వలన శారీరక మానసిక ప్రాధాన్యతను తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, గంగరాజు విద్యార్థులచే యోగా ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజీ మార్గమే రాజ మార్గం....



**ప్రజా జ్యోతి బోధన్ జూన్20 :** నిజాంబాద్ జిల్లా బోధన్ కోర్టులో రాజీ మార్గమే రాజ మార్గమని ఐదవ అదనపు అడిషనల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ వరూధిని పేర్కొన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని న్యాయస్థానం సముదాయ భవనంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఒకటవ బెంచ్ లో న్యాయమూర్తి వరూధిని, న్యాయవాది మధుసింగ్ లు, రెండవ బెంచ్ లో సీనియర్ సివిల్ జడ్జి కాంచన రెడ్డి, మారుతి రావు ఖన్నా లు, మూడవ బెంచ్ లో న్యాయమూర్తి పూజిత, న్యాయవాది అజయ్ కుమార్, నాల్గవ బెంచ్ లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి శివ, న్యాయవాది కళ్యాణి లు మొత్తం 514కేసులను రాజీ కుదుర్చి కోటి ఏడు లక్షల యాభై తొమ్మిది వేల రెండు వందల యాభై ఎనిమిది రూపాయలు సెటిల్మెంట్ చేశారు.

## ఖానామెట్ భూమిపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు.. స్పష్టత ఇచ్చిన డి. సురేష్ బాబు లీగల్ టీమ్

హైదరాబాద్‌లోని ఖానామెట్ గ్రామంలో ఉన్న ఒక భూమికి సంబంధించి ఇటీవల జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి. సురేష్ బాబు న్యాయ బృందం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు వారు ఒక అధికారిక పత్రికా ప్రకటనను విడుదల చేస్తూ, సదరు ఆస్తిపై తమకున్న చట్టబద్ధమైన హక్కుల గురించి స్పష్టమైన వివరణ ఇచ్చారు. కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, ఆ తప్పుడు సమాచారాన్ని ఏమాత్రం నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఖానామెట్ గ్రామం పరిధిలోని సర్వే నంబర్ 41/9 లో ఉన్న ఐదు ఎకరాల భూమికి డి. సురేష్ బాబు , ఇతరులు మాత్రమే పూర్తి స్థాయి చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు కలిగి ఉన్నారని లీగల్ టీమ్ ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. 1996వ సంవత్సరం నుండి ఈ భూమి ఎటువంటి వివాదాలు లేకుండా నిరంతరాయంగా, ప్రశాంతంగా తమ చట్టబద్ధమైన స్వాధీనంలోనే ఉందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, 2002వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్.ఓ.ఆర్) జారీ చేసిందని, అప్పటినుంచే ఈ భూమిని తమ పేర్లపై మ్యూటేషన్ చేయడం ద్వారా తమ యాజమాన్యాన్ని, స్వాధీనాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి ధృవీకరించిందని వారు గుర్తుచేశారు. ఈ ఐదెకరాల ఆస్తిపై సురేష్ బాబు , ఇతరులకు తప్ప, మరే ఇతర వ్యక్తికీ ఎలాంటి చట్టబద్ధమైన హక్కు, యాజమాన్యం లేదా ఆసక్తి లేదని న్యాయ బృందం తేల్చిచెప్పింది. తమ యాజమాన్యాన్ని, స్థల స్వాధీనాన్ని నిర్ధారించేందుకు అవసరమైన అన్ని రకాల పక్కా రెవెన్యూ రికార్డులు, మ్యూటేషన్ నమోదు పత్రాలు , కోర్టు ఉత్తర్వులు తమ వద్ద భద్రంగా ఉన్నాయని వారు తెలిపారు. ఆస్తి యాజమాన్యం లేదా స్వాధీనం గురించి ఎవరైనా వ్యక్తులు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే, దానికి ఎలాంటి చట్టపరమైన ఆధారం లేదని వారు కొట్టిపారేశారు.

## మానవతా సేవలో జిల్లా పోలీసు శాఖ..

**”మా” అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ.**

**వృద్ధులకు పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ**

**రాజన్న సిరిసిల్ల :** గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని “మా” అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని శనివారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సందర్శించారుఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బియ్యం,కిరాణా సరుకులు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. సమాజంలో వృద్ధులు, నిరాశ్రయులు,అనాథల సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వృద్ధుల సేవ చేయడం గొప్ప మానవతా ధర్మమని, వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.

# సోషల్ మీడియాకు గుడ్‌బై చెప్పిన 'ఫంకీ' నటి.. కారణం ఇదే!



ప్రముఖ నటి కయాదు లోహర్ సోషల్ మీడియాకు తాత్కాలికంగా దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. శరీరానికి ఎలా విశ్రాంతి అవసరమో మనసుకు కూడా అలాంటి బ్రేక్ కావాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులకు వెల్లడించింది. కొంతకాలం స్క్రీన్‌కు దూరంగా ఉంటూ నిజ జీవితంతో మమేకం కావాలని, తనతో తాను ఎక్కువ సమయం గడపాలని అనుకుంటున్నట్లు ఆమె తెలిపింది. ఈ విషయంపై కయాదు ఇన్‌స్టాలో పోస్ట్ పెడుతూ.. "సోషల్ మీడియా నుంచి చిన్న అడుగు వెనక్కి వేస్తున్నాను. కొన్నిసార్లు మనం శరీరానికి ఇచ్చే విశ్రాంతి మనసుకు కూడా అవసరం. నేను కాస్త నెమ్మదించి, డిస్‌కనెక్ట్ అవ్వాలని, స్క్రీన్‌కు అవతల ఉన్న జీవితంతో, నాతో నేను ఎక్కువ సమయం గడపాలని భావిస్తున్నాను" అని రాశారు. ఇన్నిరోజులు నాకు మద్దతుగా నిలిచి, ప్రోత్సహించిన, దయ చూపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీ ప్రేమ, సందేశాలు నాకు ఎంతో విలువైనవి. నేను కొంతకాలం సోషల్ మీడియాకు దూరంగా ఉంటాను, కానీ ఏవైనా ముఖ్యమైన అప్‌డేట్స్ ఉంటే నా టీమ్ ఈ ఖాతా ద్వారా పంచుకుంటుంది. అందరూ సంతోషం, దయతో ఉండాలని కోరుకుంటున్నాను. త్వరలో కలుద్దాం అని పేర్కొన్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే ఫంకీతో అలరించిన ఈ భామ తెలుగులో నాని సరసన ది ప్యారడైజ్ చిత్రంలో నటిస్తుంది. ఇదే కాకుండా దర్శకుడు మరియప్పన్ చిన్న తెరకెక్కిస్తున్న తమిళ్ హారర్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్'లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆమెకు జోడీగా నటుడు, సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాలో టీఎం కార్తీక్, కుమార్ నటరాజన్, లొల్లు సభ మారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అరుణ్‌కుమార్ ధనశేఖరన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు.



# థియేటర్లలో హిట్.. ఓటీటీలోకి అర్జున్ 'బ్లాస్ట్'!

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా చాలా రోజుల తర్వాత సోలో హీరోగా నటించి థియేటర్లలో భారీ విజయం అందుకున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'బ్లాస్ట్'. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ చిత్రం కేవలం పాజిటివ్ మౌత్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద రూ.70 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఇప్పుడు ఈ సూపర్ హిట్ చిత్రం థియేటర్లలో ఉండగానే ఓటీటీ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ డిజిటల్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. జూన్ 25 నుంచి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుంది. ఒరిజినల్ వెర్షన్ తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది. తెలుగులో ఈ సినిమాను 'బ్లాస్ట్ జోన్' అనే టైటిల్‌తో విడుదల చేయబోతున్నారు. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ ఈ సినిమాకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. ఆయన మార్క్ బీజీఎం యాక్షన్ సీన్లను నెక్స్ట్ లెవెల్‌కు ఎలివేట్ చేసింది. అర్జున్ సర్జా, ప్రీతి ముకుందన్, అభిరామి, అర్జున్ చిదంబరం ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంతో సుభాష్ కె రాజ్ అనే సరికొత్త దర్శకుడు పరిశ్రమకు పరిచయమయ్యాడు. కథ విషయానికి వస్తే, రాజారామ్ అనే కరాటే మాస్టర్ కుటుంబం చుట్టూ కథ తిరుగుతుంది. రాజారామ్ పిల్లలకు కరాటే శిక్షణ ఇస్తూ, మెడికల్ షాప్ నడుపుతుంటాడు. అతని భార్య నీలవేణి కూడా ఒకప్పుడు కరాటే ఛాంపియనే. వీరి కూతురు నీల ఐటీ ఉద్యోగం చేస్తుంటుంది. రాజారామ్ చిన్నప్పటి నుంచే తన కూతురిని సమాజంలో అన్యాయం జరిగితే ఎదురించేలా ధైర్యంగా పెంచుతాడు. ఒకరోజు లోకల్ రౌడీ కృపాకర్ మెడికల్ షాప్‌లోకి వచ్చి గొడవ చేసి బలవంతంగా మందులు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తాడు. తండ్రి నేర్పిన ధైర్యంతో నీల ఆ రౌడీని చితకబాదుతుంది. పోలీసులు అతన్ని జైల్లో పెడతారు. అయితే ఆ కృపాకర్ గ్యాంగ్‌కు వెనుక మోస్ట్ వాంటెడ్ క్రిమినల్, హంతకుడైన అబ్రహం ఉంటాడు. ఈ గొడవ కారణంగా అబ్రహం గ్రూప్ నీల కుటుంబంపై పగ పెంచుకుని ఏం చేస్తారు అనేది ఈ సినిమా కథ.

# నటి రుక్మిణి వసంత్ డీప్‌ఫేక్ కేసు.. ముగ్గురు నిందితుల అరెస్ట్



కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఏఐ జనరేటెడ్ ఫొటోలు, వీడియోలను సృష్టించి సోషల్ మీడియాలో షేర్ చేశారనే ఆరోపణలపై బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నిందితులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఉపయోగించి 'కాంతార: చాప్టర్ 1' నటి మార్ఫ్ చేసిన విజువల్స్ క్రియేట్ చేశారని, ఆమె పరువుకు భంగం కలిగించే ఉద్దేశంతో వాటిని ఆన్‌లైన్‌లో షేర్ చేశారని పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ సందర్భంగా మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న అధికారులు కేసుపై వివరమైన దర్యాప్తు ప్రారంభించారు. ఏఐ జనరేటెడ్ బికినీ ఫొటోలు వైరల్ అయిన తర్వాత నటి రుక్మిణి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వైరల్ అవుతున్న విజువల్స్ పూర్తిగా ఫేక్ అని, వాస్తవం కాదని స్పష్టం చేసిన ఆమె, టెక్నాలజీ దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. అయితే ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను చాకచాక్యంగా పట్టుకున్నారు. ఇక తాజాగా నిందితులను జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, దర్యాప్తు కొనసాగుతున్నందున కస్టడీకి రిమాండ్ చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మార్ఫ్ చేసిన కంటెంట్ క్రియేషన్, సర్క్యులేషన్‌లో మరికొందరు వ్యక్తులు ఉన్నారా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

# నాగబంధం' కోసం ఖర్చు చేసిన ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది



"జీవితంలో ఎన్నో కలలు, ఎన్నో ఆలోచనలు ఉంటాయి. కానీ, ఒక గొప్ప విజన్‌ను ఆచరణలోకి తీసుకురావాలంటే దాన్ని నమ్మే నిర్మాత అవసరం. మా నిర్మాత కిషోర్‌గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. 'నాగబంధం' సినిమా కోసం ఆయన ఖర్చు చేసిన ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది" అని డైరెక్టర్ అభిషేక్ నామా తెలిపారు. విరాట్ కర్ణ హీరోగా, నభా నటేష్, ఐశ్వర్యా మీనన్ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'నాగబంధం--ది సీక్రెట్ ట్రెజర్'. కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మించిన ఈ మూవీ జూలై 3న విడుదల కానుంది. శు క్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రదర్శకుడు అభిషేక్ నామా మాట్లాడుతూ-- "ఈ చిత్రంలో కనిపించే విజువల్ ఎఫెక్ట్స్ కూడా మన తెలుగు సాంకేతిక నిపుణులు రూపొందించినవే కావడం నాకు మరింత గర్వంగా ఉంది. విజువల్‌గా, సాంకేతికంగా ఈ సినిమా ప్రేక్షకులకు ఒక గ్రాండ్ థియేట్రికల్ అనుభూతిని అందిస్తుంది" అని పేర్కొన్నారు. విరాట్ కర్ణ మాట్లాడుతూ-- "మన పురాతన ఆలయాలు, వాటి వెనుక ఉన్న రహస్యాలు, చరిత్రను తర్వాతి తరాలకు తెలియజేసేలా ఈ సినిమా ఉంటుంది" అని చెప్పారు. "మన సనాతన ధర్మం, చారిత్రక అంశాలను అద్భుతంగా ఆవిష్కరించిన చిత్రం 'నాగబంధం'. ఇలాంటి ఎపిక్ కథలో భాగం కావడం నాకు ఆనందంగా ఉంది" అన్నారు నభా నటేష్. "మేమంతా అభిషేక్‌గారి విజన్‌ను నమ్మి ఈ ప్రయాణంలో భాగమయ్యాం" అని ఐశ్వర్యా మీనన్ పేర్కొన్నారు. కిషోర్ అన్నపురెడ్డి మాట్లాడుతూ-- "నాగబంధం' కోసం అందరూ ఎంతో అంకితభావంతో పని చేశారు. ఆ మ్యాజిక్‌ను జూలై 3న ప్రేక్షకులు థియేటర్లలో చూస్తారు" అని తెలి?రు. "ఈ సినిమా మొత్తం ప్రయాణంలో దైవానుగ్రహం మాకు అండగా నిలిచింది. ఎన్ని సవాళ్లు వచ్చినా షూటింగ్ ఆగలేదు" అని నిషిత నాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సంగీత దర్శకులు అబి--జునైద్, కెమెరామేన్ సౌందర్ రాజన్ మాట్లాడారు.

# సినిమాలకు గుడ్ బై చెప్పనున్న బిగ్ బాస్ బ్యూటీ.. త్వరలో అతనితో పెళ్లి?



త్వరలోనే బిగ్ బాస్ సీజన్ 10 మొదలుకానుంది. ఇప్పటికే 9 సీజన్స్ విజయవంతంగా పూర్తి చేసుకున్న బిగ్ బాస్ గేమ్ షో ఇప్పుడు సీజన్ 10కు సిద్ధం అయ్యింది. కాగా బిగ్ బాస్ ద్వారా ఇప్పటికే చాలా మంది గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా మంది బిగ్ బాస్ పుణ్యమాని క్రేజ్ తెచ్చుకున్నారు. అలాగే కొంతమందికి హీరోయిన్ ఛాన్స్ కు కూడా వచ్చాయి. అలాంటి వారిలో ఇప్పుడు మనం చెప్పుకోబోతున్న హీరోయిన్ ఒకరు. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి తన నటనతో ఆకట్టుకుంది ఈ చిన్నది. కానీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ అందుకోలేకపోయింది. దాంతో బిగ్ బాస్ గేమ్ షోలో ఛాన్స్ అందుకుంది. బిగ్ బాస్ లో తన నటనతో పాటు అందంతో ఆకట్టుకుంది. అలాగే క్రమంలో బిగ్ బాస్ హౌస్ లో తోటి కంటెస్టెంట్ తో లవ్ ట్రాక్ కూడా నడిపింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఈ అమ్మడు ఇప్పుడు సినిమాలకు గుడ్ బై చెప్పేసి పెళ్లి చేసుకోబోతుందని అంటున్నారు. ఆమె ఎవరో కాదు.. మోనాల్ గజ్జర్.. ఈ అందాల భామ చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే ఎక్కువగా గ్లామర్ పాత్రలకే పరిమితమైనప్పటికీ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువైందీ అందాల తార. సాధారణంగా సినిమా హీరోయిన్లుగా కొనసాగుతూ ఎవరూ బిగ్ బాస్ లాంటి రియాలిటీ షోలకు వెళ్లరు. కానీ మోనాల్ గజ్జర్ హీరోయిన్ గా కొనసాగుతుండగానే బిగ్ బాస్ తెలుగే సీజన్-4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. తన ఆట, మాట తీరుతో బిగ్ బాస్ ఆడియెన్స్ కు బాగా చేరువైంది. అలాగే తోటి కంటెస్టెంట్ తో ప్రేమాయణం నడిపింది. అయితే బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ అందాల తారకు తెలుగులో అవకాశాలు కరువయ్యాయి. దీంతో తన సొంత రాష్ట్రం గుజరాత్ కు వెళ్లిపోయింది. ప్రస్తుతం అక్కడే సినిమాలు, టీవీ షోలు చేస్తూ బిజి బిజీగా ఉంటోంది. మోనాల్ సినిమాల విషయానికొస్తే సుడిగాడు సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత రెండు మూడు సినిమాలు చేసింది. 2014లో బ్రదర్ ఆఫ్ బొమ్మాళి అనే సినిమాలో నటిగా కనిపించింది మోనాల్. తర్వాత గ్యాప్ తీసుకొని మళ్లీ 2021లో అల్లుడు అదుర్స్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ తో సందడి చేసింది. ఆ తర్వాత తెలుగు తెరపై కనిపించలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ గుజరాతి సినిమాలు, వెబ్ సిరీస్ లు, టీవీ షోలతో బిజీగా ఉంటోంది. ఇదిలా ఉంటే ఈ అమ్మడు అఖిల్ తో బిగ్ బాస్ లో ప్రేమాయణం సాగించింది. బయకు వచ్చిన తర్వాత కూడా ఈ ఇద్దరూ కలిసి పలు షోల్లోనూ పాల్గొన్నారు. ఇక ఇప్పుడు ఈ ఇద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని టాక్ వినిపిస్తుంది. మోనాల్ సినిమాలకు గుడ్ బై చెప్పేసి అఖిల్ పెళ్లి చేసుకొని సెటిల్ అవ్వనుందని టాక్ వినిపిస్తుంది. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967